క్లుప్తంగా

పరామర్శ



పరామర్శిస్తున్న మధువంశీకృష్ణ

చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పెండ్లి రవి, కంచు చంద్రమ్మ ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు గజ్జి రవి, రాంబాబు, అల్లం రాజు, రాము, శివకృష్ణ, చిరంజీవి, నారాయణ, తిరుపతి, ఓదేలు, ప్రవీణ్, సాయి, శంకర్, వెంకటేశ్వర్లు జనార్దన్ తదితరులు ఉన్నారు.

సన్మానం



సన్మానం చేస్తున్న శోభ

కాళేశ్వరం: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కౌన్సిల్ సభ్యుడిగా దండు రమేశ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా కోట రాజబాబు, కాటారం మార్కెట్ కమిటీ చైర్పర్సన్‌గా తిరుమల ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో వారిని మహదేవపూర్ మండలం మెట్‌పల్లి మాజీ సర్పంచ్ ములకల శోభ మంగళవారం శాలువాతో సన్మానించారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

'చర్య తీసుకోవాలి'

టేకుమట్ల: అనుమతి లేకుండా తన వ్యవసాయ భూమిలోని బావి గడ్డ మొరాన్ని తరలించి, టేకు, వేప చెట్లను నరికిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దుబ్యాల గ్రామానికి చెందిన బిక్కినేని సంపత్‌రావు అధికారులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వేనంబర్ 40లో తనకు 2.29 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. తన అనుమతి లేకుండా తన భూమి నుంచి అక్రమంగా మొరం తరలించి, చెట్లను నరికిన బిల్లకంటి సంపత్‌రావు, బిల్లకంటి జగపతిరావు, బోయినిపల్లి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరోపించారు. జిల్లా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. ఆధార్ కార్డులో పేర్లు తప్పులు ఉన్న విద్యార్థులు కార్డు మార్చుకోవాడానికి అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు.

నియామకం



నియామకపత్రం అందుకుంటున్న రజనికుమార్

కాటారం: తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంఘం హైదరాబాద్ ఇన్‌చార్జ్‌గా మండలంలోని చిద్నెపల్లికి చెందిన బీరెల్లి రజనికుమార్ నేత నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సంఘం సమావేశంలో రజనికుమార్‌ను రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ ప్రకటించారు.రాష్ట్ర అధ్యక్షుడితో పాటు ఉస్మానియా ప్రొఫెసర్ జాడి ముసలయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాడు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కాటారం: మహాముత్తారం మండలంలోని మాదారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు అనిల్, రంజిత్ ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో హెచ్ఎం స్వరూప, పీడీ జితేందర్ నాయక్ విద్యార్థులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. ఉపాధ్యాయులు దివ్యశ్రీ, అంజయ్య, రమేశ్, పూర్ణ చంద్రశేఖర్, శ్రీశైలం, రాజు, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలపై పట్టింపేది?

- నిరుపయోగంగా మైదానాలు
- పట్టించుకోని అధికారులు



నిరుపయోగంగా ఉన్న దూత్‌పల్లి క్రీడాప్రాంగణం

చిట్యాల: గ్రామీణ ప్రాంతాలలోని యువకులు క్రీడాల్లో రాణించాలని గత ప్రభుత్వం హయాంలో ప్రతీ గ్రామానికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. యువత క్రీడలతో శారీరకంగా, ఆరోగ్యంగా ఉండాలనే ఆకాంక్షతోనే ఈ క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మండలంలో మొత్తం 25 క్రీడాప్రాంగణాలను నిర్మించారు. కాని కొన్ని గ్రామాల్లో ఊరికి దూరంగా, మరికొన్ని గ్రామాల్లో చెరువుకట్టపై నామమాత్రంగానే ఏర్పాటు చేశారు. మరికొన్ని క్రీడా ప్రాంగణాలకు దారులే సక్రమంగా లేవు. దీంతో మండలంలోని చాలా గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా ఉన్నాయి. అధికారులు సరైన దృష్టి సారించకపోవడంతోనే నిరుయోగంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కావున సంబంధిత జిల్లా అధికారులు క్రీడా ప్రాంగణాలపై దృష్టి సారించి ఉపయోగంలోకి తీసుకువచ్చేలా కృషి చేయాలని పలువురు క్రీడాకారులు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



"రూ.లక్షలు పెట్టి ఏర్పాటు చేసిన ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. క్రీడా ప్రాంగణాలు సంబంధిత అధికారులు వినియోగంలోకి తీసుకురావాలి. గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలి.

- రాకేశ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, చిట్యాల

ఉపయోగంలోకి తీసుకువస్తాం..



మండలాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను పరిశీలించి వాడకంలోకి తీసుకువస్తాం. క్రీడాకారులకు మైదానాలు అందుబాటులోకి తీసుకువస్తాం.

- జయశ్రీ, ఎంపీడీఓ, చిట్యాల

విద్యార్థులను పట్టించుకోని ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని కొర్కిశాల గ్రామంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో పురుగుల అన్నం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికాగా మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలను ఇటీవల తాను సందర్శించినట్లు తెలిపారు. కుళ్లిపోయిన కూరగాయాలు ఉన్నాయని బాగాలేవని చెప్పినట్లు తెలిపారు. మోను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు తెలిపినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. వంట వాళ్ల నిర్లక్ష్యం అని ప్రిన్సిపాల్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేసి భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్‌పై ఉందని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పెషల్ కమిటీ నియమించి వారానికి ఒకరోజు ఆకస్మిక తనిఖీ చేసి ఫుడ్ క్వాలిటీ చూడాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తిరుపతిరావు, కొడారి రమేశ్, రాములు, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

ఆదర్శ పాఠశాలలో మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

చిట్యాల: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ మేకల రమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. కెప్టెన్, వైస్ కెప్టెన్ ఎన్నికలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలు, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు ఏలా జరుగుతాయో విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ మేకల రమేశ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తి పంటల పరిశీలన



కాళేశ్వరం: పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు



టేకుమట్ల: జిగురు అట్టలను చూపిస్తున్న కల్యాణి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలంలోని వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు సంయుక్తంగా సూరారం క్లస్టర్ పరిధిలో పత్తిపంటలను మంగళవారం పరిశీలించారు. పత్తి పంటను తెల్లదోమ, పచ్చదోమ, ఇతర రసంపీల్చు పురుగులు ఆశించినట్లు గుర్తించారు. నివారణ చర్యలను ఏడీఏ శ్రీపాల్, ఉద్యానవనశాఖ అధికారి మణి, వ్యవసాయశాఖ అధికారి సుప్రజ్యోతి రైతులకు వివరించారు. ఏఈఓలు ధర్మేందర్, రచన, పలిమెల ఏఈఓ శరత్ ఉన్నారు.

టేకుమట్ల: సమగ్ర సస్యరక్షణతో పంటల్లో రైతులు అధిక దిగుబడిని పొందవచ్చని మండల వ్యవసాయాధికారి కల్యాణి అన్నారు. మంగళవారం మండలంలోని వెలిశాలలో పత్తి పంటలను ఆమె సందర్శించి మాట్లాడారు. రసం పీల్చు పురుగుల నివారణకు ఎల్లో, బ్లూ, వైట్ కలర్ జిగురు అట్టలు, కాయ తొలుచు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెట్టుబడిని తగ్గించుకునేందుకు నానో యూరియాను వినియోగించాలన్నారు. ఆమె వెంట ఏఈఓ రాహుల్, రైతులు ఉన్నారు.

మురుపాలతో రోగనిరోధకశక్తి

బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధకశక్తి మెరుగుపడుతుందని అంగన్‌వాడీ సిబ్బంది అన్నారు. జిల్లా వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం ర్యాలీలు నిర్వహించి గర్భిణులకు, బాలింతలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆరు నెలల తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని తెలిపారు.

- సాక్షి నెట్‌వర్క్



చిట్యాల: గర్భిణి బరువు చూస్తున్న సిబ్బంది



మొగుళ్లపల్లి: తల్లిపాల వారోత్సవాల్లో అంగన్‌వాడీ సిబ్బంది



పలిమెల: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శివరాణి



మల్హర్: మల్లారంలో..



కాళేశ్వరంలో..

యువతకు స్వయం ఉపాధి శిక్షణ

టేకుమట్ల: భారతీయ స్టేట్ బ్యాంక్–గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు సెల్‌ఫోన్ రిపేర్ (30రోజులు), హౌజ్‌వైరింగ్ (30రోజులు), ఏసీ, రిఫ్రేజిరేటర్ (30రోజులు), సీసీ టీవి(13రోజులు) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వారు, రేషన్ కార్డు, ఉపాధి హామీ కార్డు కలిగి ఉండి 18–45 వయసు ఉన్న నిరుద్యోగులు అర్హులన్నారు. నాలుగు పాస్ పోర్ట్‌సైజ్ ఫొటోలు, ఆధార్, రేషన్ కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీల ను హనుమకొండ హసన్‌పర్తిలోని భారతీయ స్టేట్ బ్యాంక్–గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ సంస్కృతిక విహార్‌లో ఈ నెల 15లోపు సమర్పించాల ని కోరారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి క ల్పించి, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందించనున్న ట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 97040 56522, 98493 07873, 99491 08934 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

కాటారం: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా మండలంలోని మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై పలు రకాలకు చెందిన 194 వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి పూర్ణిమ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు 125, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ 40, కల్టివేటర్స్ 10, రోటవేటర్స్ 8, విత్తనం, ఎరువులు వేసే మిషన్స్ 2, బ్రష్ కట్టర్ 3, పవర్ టిల్లర్ 2, పవర్ వీడర్ 2, వరిగడ్డి మిషన్ 2 అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. భూమి కలిగిన మహిళా రైతులు అప్లికేషన్ ఫామ్‌తో పాటు ఆధార్‌కార్డు, పట్టాపాస్ పుస్తకం, ట్రాక్టర్ సంబంధించిన పరికరాలు కొనుగోలు చేసే వారు ట్రాక్టర్ ఆర్‌సీ వివరాలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో జత చేసి మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: మండల కేంద్రంలోని ఐటీఐ, నూతనంగా ప్రవేశ పెట్టిన ఏటీసీ కోర్సుల్లో ప్రవేశం కోసం విద్యార్థుల నుంచి రెండో విడతలో భాగంగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌సీవీటీ ప్యాట్రన్‌లో ఎలక్ట్రిషియన్ విభాగం, ఫిట్టర్ విభాగం, ఏటీసీలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ (ఏడాది కోర్సు), ఇండస్ట్రియల్ రోబొటిక్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్ (ఏడాది కోర్సు), ఆర్టీసీఎస్ యూజింగ్ అడ్వాన్స్ టూల్(ఏడాది కోర్సు), బేసిక్ డిజైనర్ అండ్ వరుచ్యవల్ వెరిఫియర్ మెకానికల్ (2సంవత్సరాలు), అడ్వాన్స్‌డ్ సీఎంసీ మిస్సింగ్ టెక్నీషియన్ (2 సంవత్సరాలు), మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్(2 సంవత్సరాలు) విభాగాల్లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 28 వరకు గడువు ఉన్నట్లు ప్రిన్సిపాల్ సూచించారు.

మోడల్ హౌస్ నిర్మాణం

మల్హర్: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణ లో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాన్ని అధికారులు చేపడుతున్నారు. రూ.5లక్షతో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు ఎంత విస్తీర్ణంలో చేపట్టాలి, ఇంటి లోపల డిజన్ తదితర వాటిపై లబ్ధిదారులకు అధికారులు ఈ మోడల్ హౌస్ ద్వారా చూపనున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో చుక్క నీరివ్వలేదు



కన్నెపల్లి పంపుహౌస్ గేటు వద్ద పసుపు నీళ్లు చల్లుతూ శుద్ధి చేస్తున్న నాయకులు

- ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేశ్

కాళేశ్వరం: రూ.లక్ష కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం మంథని నియోజకవర్గానికి చుక్క నీరివ్వలేదని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఛలో కాళేశ్వరం పేరుతో కన్నెపల్లి మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లివ్వాలని ముట్టడించి రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపించిన నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ మహిళ నాయకులు పంపుహౌస్ గేటు వద్ద పసుపు నీళ్ల వేప ఆకులతో చల్లుతూ ఆ ప్రదేశాన్ని మంగళవారం శుద్ధి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు శాస్త్రీయంగా నిర్మించలేదన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకనే పంపుహౌస్ వరదలతో ముంపునకు గురయిందని, రక్షణ గోడ కూలిందన్నారు. కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించే విధంగా అప్పటి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఆలోచన చేస్తే.. కేసీఆర్ రీడిజైన్ పేరుతో మేడిగడ్డ వద్ద నిర్మించి రూ.లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాబు, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిరుమల, మాజీ ఎంపీపీ సత్తమ్మ, మాజీ ఎంపీటీసీలు దుర్గయ్య, మమత, మాజీ డైరెక్టర్, మాజీ సర్పంచ్‌లు విలాస్‌రావు, శోభ, రాజు, శకీల్, రాజు, మహేష్, రమేశ్‌రెడ్డి, సంజీవరెడ్డి, అరుణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- ఎంపీఓ వీరస్వామి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీఓ

కాటారం: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ఎంపీఓ వీరస్వామి సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర సంక్షేమ కళాశాలను ఎంపీఓ తనిఖీ చేశారు. రికార్డులు, పరిసరాల పరిశుభ్రత, వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంట సామగ్రి, కూరగాయల నాణ్యతను చూశారు. పరిసరాలతో పాటు కిచెన్, డైనింగ్ హాల్‌ను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలన్నారు. వర్షాకాలం తగిన జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులకు భోజనం ఎప్పటికప్పుడు తయారు చేసి పెట్టాలని నిల్వ చేసిన పదార్థాలను వినియోగించవద్దని తెలిపారు. విద్యార్థులతో కలిసి ఎంపీఓ భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. ఎంపీఓ వెంట పంచాయితీ కార్యదర్శి షగీర్‌ఖాన్, ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ఆడపిల్లల సంక్షేమం అందరి బాధ్యత



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ అనూష

కాటారం: ఆడపిల్లల సంక్షేమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని మహిళ సాధికారిత మిషన్ జిల్లా ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ అనూష అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి మౌనిక అధ్యక్షతన మంగళవారం మహిళా సాధికారత, బేటి పడావో, బేటి బచావోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ.. ఆడపిల్లల రక్షణ, ఎదుగుదల, విద్య కోసం కేంద్ర ప్రభుత్వం బేటి బచావో, బేటి పడావో పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆడ మగ ఇద్దరు సమానమేనని లింగ వివక్ష చూపొద్దని పేర్కొన్నారు. బాల్య వివాహాలు నేరమన్నారు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ మమత, డాక్టర్ హారిక, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సుమన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల పాల్గొన్నారు.

ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



దుస్తులు అందజేసిన పూర్వ విద్యార్థులు

రేగొండ: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, వారికి చేయూత ఇవ్వాడానికి దాతలు ఎప్పుడు ముందుంటారని ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు 60 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అశోక్‌రెడ్డి, రాజయ్య, తనుగుల రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాల్వల్లో కమ్ముకున్న చెట్లు



టేకుమట్ల శివారులో ముళ్లపొదల మధ్య ఉన్న కాల్వ

టేకుమట్ల: రేగొండ డీబీఎం–38 కాల్వ నుంచి మండలంలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించేందుకు 1998లో అప్పటి ప్రభుత్వం డీబీఎం–36 కాల్వను నిర్మించింది. 27 సంవత్సరాలల్లో రెండు, మూడు పర్యాయాల కంటే ఎక్కువ సార్లు సాగు నీటిని వదలలేదు. ప్రతీ సంవత్సరం కాల్వ మరమ్మతుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా పూర్తిస్థాయిలో చెట్లను తొలగించకపోవడంతో ముళ్లపొదల్లో కాల్వ నిండుకొని అలంకార ప్రాయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి కాల్వలో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి సాగు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

హరీశ్‌రావు ప్రసంగం వీక్షించిన నాయకులు



వీక్షిస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: పీసీ ఘోష్ కమిషన్‌పై మాజీ మంత్రి హరీష్‌రావు మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో ద్వారా వివరించారు. కాగా, జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక ఎల్ఈడీని ఏర్పాటు చేసి కార్యకర్తలు, నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వీక్షించారు.